జై సీతారామ్

హైదరాబాద్

**గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి**
**శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి నమస్కారం**

తేది. 06.05.2023

**విషయం : మా ముద్ర కో–ఆపరేటివ్ సొసైటీ మీద ఉన్న కేసులు ఎత్తివేసి ఏడాదిన్నర కాలంలో మాకు జరిగిన నష్టం చెల్లించుట గురించి.**

సార్ !

తమ రాజకీయ భవిష్యత్తు మొట్టమొదట సహకార వ్యవస్థ ద్వారానే ప్రారంభమైన విషయం తెలిసిందే. అంటే... తమరు ఎం.ఎల్.ఏ.గా గెలవకముందు (1983లో తమరు ఎం.ఎల్.ఏ.గా ఓడిపోయారు) ఉమ్మడి మెదక్ జిల్లా సెంట్రల్ బ్యాంకు చైర్మన్ కావాలని భావించి స్థానిక ప్రాథమిక సహకార సంఘం ప్రెసిడెంటుగా గెలిచి ఆ తరువాత జిల్లా సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ అయ్యారు. ప్రపంచవ్యాప్తంగా సహకార వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఉంది. నా కృషివల్లనే నేడు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సహకార మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసింది. ఇటువంటి పవిత్రమైన సహకార వ్యవస్థకు సరైన విధంగా సాకారం లభింప చేయాలని బలమైన ఆశయంతో దీర్ఘకాలిక లక్ష్యంతో **సెంట్రల్ కో–ఆపరేటివ్ యాక్ట్ 2002** క్రింద కేంద్ర ప్రభుత్వ అనుమతితో 2017 ఏప్రిల్‌లో **ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌ను** హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభించాము. అతి తక్కువ సమయంలోనే రెండు తెలుగు రాష్ట్రాలలో 300లకు పైబడిన బ్రాంచ్‌లు ఏర్పడి 2000 మంది ఉద్యోగులకు అవకాశం కల్పించడమైనది. కేంద్ర ప్రభుత్వం మాకు బైలాస్ నందు ఇచ్చిన అనుమతుల మేరకు వ్యాపార కార్యక్రమాలు నిర్వహించాము. మా కో–ఆపరేటివ్ సొసైటీ బ్రాంచ్‌లలో ఉద్యోగాలు కావాలంటూ తమ ప్రభుత్వం నందు భాగస్వాములుగా కొనసాగిన మంత్రులు ఎం.ఎల్.ఏ.లు ఎం.పి.లు ఎం.ఎల్.సి.లు పోలీసు ఉన్నతాధికారులు, రకరకాల కోణాలలో ఒత్తిళ్ళు తీసుకొచ్చి సిఫారసు లేఖలు రాసారు. కొంతమంది ఋణాల కొరకు నక్షత్రకుల్లాగా వెంటపడ్డారు. నేను వందలాది మంది ఉద్యోగులకు లాభనష్టాలను ఆశించకుండా మూడు సంవత్సరాలు కూర్చోబెట్టి జీతాలు సకాలములో ఇచ్చి పి.ఎఫ్. ఇ.ఎస్.ఐ. లు చెల్లించాను. మొదటి లాక్‌డౌన్ సమయంలో మూడు నెలలు అందరి ఉద్యోగులకు (ఎవరూ విధులు నిర్వహించలేదు. అప్పుడున్న భయానక వాతావరణంలో వర్క్ ఫ్రమ్ హోమ్ కూడా చేయలేదు.) జీతాలు ఇవ్వడమే కాక, పి.ఎఫ్,. ఇఎస్ఐ.లు చెల్లించడమైనది. ఎం.ఎల్.సి. కసిరెడ్డి నారాయణరెడ్డి అతని రాజకీయ లబ్ధికొరకు వారి సొంత నియోజకవర్గమైన కల్వకుర్తిలో మా సొసైటీ బ్రాంచ్ ఏర్పాటు చేపించడమే కాకుండా సి.ఎం.కు (అంటే మీకు) **భారతరత్న** రావాలంటూ నాతో సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభింప జేసారు. అతని మెహర్బానికోసం నాతో తెలంగాణ రైతుల కల్పవృక్షాలు అంటూ రైతు సమన్వయ సమితులను హైలెట్ చేస్తూ పుస్తకం రాపించాడు. ఆ పుస్తకం అతనే విడుదల చేసాడు. అతనికి పోటీగా అతని నియోజకవర్గానికి సంబంధించిన అప్పటి కల్వకుర్తి టి.ఆర్.ఎస్. నియోజకవర్గ ఇంచార్జ్ జి.జైపాల్ యాదవ్ నా కార్యాలయానికి స్వయంగా వచ్చి నన్ను రిక్వెస్ట్ చేసుకొని మొదట తన కుమార్తెను, అల్లున్ని ఇందులో చేర్పించాడు. కుమార్తె జి.జ్యోతి కొన్ని రోజులు రీజినల్ మేనేజర్‌గా, మరి కొన్ని రోజులు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఇందులో బాధ్యతలు నిర్వహించారు. అల్లుడు ప్రసాద్ కొన్ని రోజులు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఇందులో విధులు నిర్వహించారు. ఆ సమయంలోనే తమ దగ్గరికి నన్ను తీసుకొచ్చి పరిచయం చేసాడు. సి.ఎం. రిలీఫ్ ఫండ్ కోసం లక్ష రూపాయలు డి.డి. తమకు ఇవ్వడమైనది. మా ముద్ర సొసైటీ ఓట్లు, నోట్లు ద్వారానే జైపాల్ యాదవ్ 2018లో కల్వకుర్తి

నుంచి ఎం.ఎల్.ఏ.గా గెలిచారు. గెలిచిన నెలరోజులకే మా కార్యాలయానికొచ్చి గౌరవ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు బిసి కమీషన్ చైర్మన్‌గా పనిచేస్తున్న వకులాభరణం కృష్ణమోహన్ నన్ను కాకా పట్టి కెటిఆర్ గురించి **తెలంగాణ యువకెరటం** అనే పుస్తకం రాయమని చెప్పారు. ఈ పుస్తకం నేరుగా కెటిఆర్‌తో ఆవిష్కరింపచేస్తానని హామీ ఇచ్చారు. మా నుంచి కొంత సొమ్ము బాగా మెక్కారు. ఆ తరువాత జైపాల్ యాదవ్‌తో పాటు మరికొంత మంది సలహాలు ఇవ్వడంతో 2020 ఫిబ్రవరిలో తమ పుట్టిన రోజు సందర్భంగా తమకు భారతరత్న రావాలంటూ నేను నేరుగా గుండు కొట్టించుకోవడమైనది. టి.ఆర్.ఎస్. పేరుతో తెలంగాణ పేరుతో, ఎంతో మంది కాటేగాళ్ళు, బూటేగాళ్ళు ఇంకా కులసంఘాల పేరుతో ఒ.యు సంఘాల పేరుతో ఒక్క రోజు కూడా మమ్మల్ని ప్రశాంతంగా ఉండనివ్వకుండా రకరకాలుగా ఇబ్బంది పెట్టారు. పైగా పోలీసుల బ్లాక్ మెయిల్ ఉండనే ఉంటుంది. ఈ రాజకీయ నాయకులను, పోలీసులను కంట్రోల్ చేయడానికి న్యాయవ్యవస్థ బలమైనదని భావించి... అప్పుడే తెలంగాణ తొలి మానవహక్కుల కమీషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జస్టిస్ జి.చంద్రయ్యగారికి నేను స్వయంగా నేషనల్ కో-ఆపరేటివ్ యూనియన్ ఆఫ్ ఇండియాకు సిఫార్సు చేసి 2020 నవంబర్ 19న ఢిల్లీలో ఎన్.సి.యు.ఐ. క్యాంపస్‌నందు కేంద్ర కార్మిక ఉపాధిశాఖల మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ద్వారా నెల్సన్ మండేలా అవార్డు ఇప్పించాను. చంద్రయ్య గారిని మాకు న్యాయ సలహాదారులుగా విధులు నిర్వహించిన రిటైర్డ్ హైకోర్టు జడ్జ్ జస్టిస్ బి.చంద్రకుమార్ పరిచయం చేసారు. హెచ్.ఆర్.సి. కార్యాలయానికి నేను వెళ్ళినప్పుడు చంద్రయ్యగారిని పరిచయం చేసుకున్నప్పుడు పక్కనే ఉన్న జ్యుడీషియల్ మెంబర్ అయిన ఎన్.ఆనందరావుకు కూడా నమస్కారం పెట్టడమైనది. అతను రిటైర్డ్ జిల్లా జడ్జ్ అని తమకు బంధువని అక్కడున్నవారు కొంతమంది చెప్పారు. ఇలా తెలంగాణ మానవ హక్కుల కమీషన్‌కు జాతీయ స్థాయిలో నేను గుర్తింపు తెచ్చాను. అంటే.. తెలంగాణాకు గుర్తింపు వచ్చినట్లే కదా. ఆ తరువాత మానవ హక్కుల కమీషన్ కార్యాలయ అభివృద్ధి కార్యక్రమాలకు చంద్రయ్య, ఆనందరావులు సంయుక్తంగా మా నుండి (సొసైటీ నుండి) 10 లక్షలు విరాళం అడిగారు. ఇచ్చాను. చంద్రయ్యను, చంద్రకుమార్‌ను ఢిల్లీకి తీసుకువెళ్ళడానికి సరాసరి 5 లక్షలు ఖర్చుపెట్టడమైనది. నాకు హెచ్.ఆర్.సి. పబ్లిసిటీ మెంబర్‌గా ఉచితంగా సేవాభావంతో సేవలు అందించడానికి అవకాశం కల్పిస్తామన్నారు. ఓ పత్రం కూడా ఇచ్చారు. చంద్రకుమార్ మా నుంచి ఆ నాలుగు సంవత్సరాలలో 10 లక్షలు విరాళం తీసుకోవడమే కాకుండా 20 లక్షలు ఋణం తీసుకున్నారు.

చంద్రయ్య, ఆనందరావులు హెచ్.ఆర్.సి. అభివృద్ధి కోసం తీసుకున్న 10లక్షల విరాళాన్ని వారి సొంత అవసరాలకు వాడుకున్నారు. ఇందుకు నేను అభ్యంతరం వ్యక్తం చేసాను. కల్వకుర్తి నియోజకవర్గము నందలి ఓ ప్రత్యేక సామాజికవర్గానికి చెందిన వ్యక్తుల నుంచి రావలసిన ఋణాలు రాలేదు. అక్కడి ఉద్యోగులు కూడా జైపాల్ యాదవ్ పేరుతో మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేసారు. ఆడిటర్ల సలహామేరకు కేంద్ర ప్రభుత్వ నిధులు, రాయితీలు తీసుకోవడంలో భాగంగా ఈ సొసైటీని బ్యాంకుగా మార్చాలనే లక్ష్యంతో పాలనా వ్యవహారాలను కఠినతరం చేసాము. ఈ నేపథ్యంలో ఇంచుమించు 100 మంది అవినీతి ఉద్యోగులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఓ సిండికేట్‌గా ఏర్పడ్డారు. మేమిచ్చిన విరాళం దుర్వినియోగం గురించి హెచ్.ఆర్.సి. చైర్మన్, మెంబర్‌లను నిలదీయడం, చంద్రకుమార్ నుంచి రావలసిన 20 లక్షల గురించి అడగడం, కల్వకుర్తి నియోజకవర్గంలో అస్తవ్యస్థంగా మారిన విధానం గురించి ఎం.ఎల్.ఏ. జైపాల్ యాదవ్‌ను ప్రశ్నించడంతో ఈ ప్రముఖులు పన్నిన కుట్ర వ్యూహంలో భాగంగా అవినీతి ఉద్యోగులతో ధర్నాలు చేపించి... విషయాన్ని మీడియాలో బూతద్దం నందు చూపించడంతో పోలీసులు మా కార్యాలయాన్ని 28.10.2021న మూసివేయించారు. సొసైటీ ఆస్తులను, అకౌంట్లను ఫ్రీజ్ చేసారు. కార్యాలయాల నందలి విలువైన డాక్యుమెంట్లను, హార్డ్ డిస్క్‌లను తీసుకెళ్ళారు.

ప్రత్యేకంగా ఎం.ఎల్.ఏ. జైపాల్ యాదవ్ వర్గం (ప్రముఖులు) నుండి రావలసిన 100 కోట్ల విలువైన ఋణాల డాక్యుమెంట్లను నా సొంత ఫ్లాట్ (బాగ్‌లింగంపల్లి) నుండి నేను లేనప్పుడు నల్లకుంట, చిక్కడపల్లి పోలీసులు దొంగిలించి అందులో అక్రమంగా సొసైటీకి వైస్ చైర్మన్‌గా కొనసాగిన నర్సింహ్మా దంపతులను కాపురం పెట్టించారు. పూర్తిస్థాయి విచారణ కొరకు 2022 మార్చిలో ఈ కేసును తెలంగాణ సి.ఐ.డి.కి అప్పగించారు. ఇంతవరకు విచారణ సా...గుతూనే ఉంది. ఏడాదిన్నర కాలంపైబడి గడుస్తున్నా అసలు విషయాలను నిజమైన దొంగలను గుర్తించడంలో విఫలమయ్యారు. సిఐడి నందలి ఇన్‌వెస్టిగేషన్ ఆఫీసర్‌గా కొనసాగుతున్న ఎన్.శ్యామ్ ప్రసాద్ రావు చీటింగ్ డి.ఎస్.పి.గా వ్యవహరిస్తున్నారు.

చివరగా మా విన్నపం ఏమిటంటే మా సొసైటీ మీద జరుగుతున్న సిఐడి విచారణను నిలుపుదల చేయించి, మా మీద ఉన్న కేసులు ఎత్తివేసి ఏడాదిన్నర కాలంలో మాకు జరిగిన నష్టాన్ని ఇంచుమించు 100 కోట్లు ప్రభుత్వం నుంచి చెల్లింపజేసి, నా ఫిర్యాదు మీద కేసు రిజిష్టర్ చేపించి మా అవినీతి ఉద్యోగులను, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను అరెస్టు చేయడానికి తమరు ప్రత్యేకంగా తెలంగాణ పోలీసు శాఖకు అదేశాలు జారీ చేయాలని అభ్యర్థించడమైనది. ఈ ఆదేశాలు ఈ నెల 15వ తేదీలోగా రావాలని కోరడమైనది. ఇప్పటికే అనేకసార్లు తమకు లేఖలు వ్రాసి వ్రాసి అలసిపోయాను. ఇదే చివరి అభ్యర్ధన లేఖ. మీ నుంచి స్పందన రాని పక్షంలో మీ ప్రభుత్వము నందు భాగస్వాములుగా ఉన్నవారు చేసిన మోసాల వల్ల ఓ రకమైన స్వయంప్రతిపత్తి వంటి మా కో-ఆపరేటివ్ సొసైటీని భ్రష్టుపట్టించినందుకు తమనే ఎ1 ముద్దాయిగా భావించి న్యాయస్థానాల ద్వారా నేరుగా తమ మీద పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని సవినయంగా తెలియజేయడమైనది.

**<u>గమనిక</u> :** ఈ విషయం మీద ఇప్పటికే తెలంగాణ హైకోర్టు నందు పిటీషన్ వేయడమైనది. కేసు నెం.**W.P.44307/ 2022.** రాజకీయ నాయకుల నుంచి, పోలీసుల నుంచి, ఇతర ప్రజా సంఘాల నుంచి రక్షణ ఉంటుందని న్యాయమూర్తుల దగ్గరకు వెళితే పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా చంద్రయ్య, చంద్రకుమార్, ఆనందరావులు వెన్నుపోటు పొడిచారు. ఆంధ్రావాడు... సీమాంధ్రావాడు అని అడుగడుగునా ఎత్తిపొడుస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. నాలాంటి వారు ఈ బ్లాక్‌మెయిల్ నుంచి రక్షణ కొరకు భవిష్యత్తులో ప్రత్యేకంగా సెటిలర్స్ ఫ్రంట్ పేరుతో ఓ రాజకీయ పార్టీ కూడా పెట్టవచ్చు.

**భవదీయ**

**(తిప్పినేని రామదాసప్పనాయుడు)**

ప్రచార సభ్యులు, తెలంగాణ మానవహక్కుల కమీషన్
చైర్మన్, ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్
మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,
పూర్వపు మీడియా ఇన్‌చార్జ్, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్

<u>చిరునామా</u> :
**టి.రామదాసప్ప నాయుడు**
15ఎ, 3-4-757/ఎ.పి.హెచ్.బి. బిల్డింగ్
బర్కత్‌పుర, హైదరాబాద్ - 500 027.
E-mail : ramadasappanaidu@gmail.com

**<u>దీని ప్రతులు</u> :**

1. గౌ॥ కె.తారక రామారావు, మంత్రివర్యులు
1. గౌ॥ హరీష్‌రావు, మంత్రివర్యులు
3. గౌ॥ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
4. గౌ॥ తెలంగాణ ప్రభుత్వ డి.జి.పి.
5. గౌ॥ తెలంగాణ ప్రభుత్వ ఇంటలిజెన్స్ డి.జి.
6. గౌ॥ తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ బ్రాంచ్ డి.జి.
7. గౌ॥ తెలంగాణ ప్రభుత్వ సి.ఐ.డి. డి.జి.
8. గౌ॥ హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్
9. గౌ॥ శ్రీమతి కవితగారు, ఎం.ఎల్.సి.
10.గౌ॥ జి.జైపాల్ యాదవ్, ఎం.ఎల్.ఏ.

<u>స్పెషల్ నోట్</u> : నల్లకుంట సి.ఐ. మొగిలిచర్ల రవి నల్లకుంట ఆఫీసు నుంచి కోటి రూపాయలు, చిక్కడపల్లి పోలీసులు బాగ్‌లింగంపల్లి నందలి నా ఫ్లాట్ నుంచి 5 లక్షలు నగదు దొంగిలించారు.